# 4.75L UDID cards issued: Kishan

**DC CORRESPONDENT**
**HYDERABAD, DEC. 3**

Union minister G. Kishan Reddy said the Centre had issued 4.75 lakh unique disability ID (UDID) cards for divyangs (persons with disablities in TS. The card coudl be used for easy access for disability benefits without the need for separate requirements to prove identification, verification of disabilities.

In a statement on International Day for People with Disabilities, Kishan Reddy said these cards would help the differently abled secure benefits under the Assistance to Disabled Persons for Purchase/Fitting of Aids and Appliances. He said, Telangana had received more than ₹41 crore funds under the scheme which includes sanctioning of assistive devices for more than 30,107 disabled persons.



A group of differently-abled persons performs at the Ravindra Bharati.

ఈనాడు
epaper.eenadu.net

## అండగా మోదీ ప్రభుత్వం: కిషన్‌రెడ్డి

దివ్యాంగుల పట్ల రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండగా మోదీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. 'సిరిసిల్ల, హైదరాబాద్‌లో 3,816 మంది దివ్యాంగుల్ని కేంద్రం గుర్తించింది. వీరికి సహాయ పరికరాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపాలి.' అని ఒక ప్రకటనలో కోరారు.

Date : 04/12/2022 EditionName : GREATER HYDERABAD PageNo :

# దివ్యాంగులకు నిరంతరం అండగా నిలుస్తోంది నరేంద్రమోదీ ప్రభుత్వం

## - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

(హైదరాబాద్, తూఫాన్)

కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ లోని సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఖైరతాబాద్ డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని శనివారం పరిశీలించారు. గాంధీ కుటీర్ వద్ద నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో కేక్ కట్ చేసి దివ్యాంగులను సత్కరించారు. అనంతరం జనార్దన్ బాబా, దత్తనగర్ అడవ్స్ బస్తీ సహా పలు బస్తీల్లో పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నారాయణ గూడ ఫ్లై జంక్షన్, వాసు మెడికల్ హాల్ ఇందిరా నగర్ సహా పలు ప్రాంతాలు సందర్శించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రభుత్వం దివ్యాంగులకు నిరంతరం సహకారాన్ని అందిస్తూ ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తుందని తెలిపారు.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు దివ్యాంగులు సాధించిన ఎన్నో విజయాలను మనం స్మరించుకోవలసిన అవశ్యకత ఉందని ఆయన అన్నారు. తమకున్న వైకల్యం గురించి కలత చెందకుండా సాధారణ వ్యక్తులకు ధీటుగా అనేక రంగాలలో దివ్యాంగులు సాధిస్తున్న ఎన్నో విజయాలు మనందరికీ చాలా స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను అయిన అన్నారు. దివ్యాంగులు స్వయం సంవృద్ధిని సాధించడానికి వీలుగా వారికి చేయూతగా నిలుస్తూ నరేంద్రమోదీ గారి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. 03 డిసెంబర్, 2015 న అంతర్జాతీయ దివ్యాంగుల



దినోత్సవాన్ని పురస్కరించుకొని గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారు "సుగమ్య భారత్ అభియాన్" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారు చెప్పినట్టు దివ్యాంగులకు అందిస్తున్న ఈ సహకారాన్ని నూతనోత్సాహంతో కొనసాగిస్తూ, దివ్యాంగులకు సమానత్వంతో పాటు సమాన అవకాశాలను కలిగి ఉన్న దేశంగా భారత్ ను తీర్చిదిద్దటంలో ప్రతి ఒక్కరం మన వంతు సహకారాన్ని అందిద్దాం అని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.





## దివ్యాంగులకు నిరంతరం సహకారాన్నిస్తున్న

# నరేంద్రమోదీ ప్రభుత్వం - జీ. కిషన్ రెడ్డి

**వెలుగు న్యూస్ హైదరాబాద్ 03 డిసెంబర్, 2022:** కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ లోని సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఖైరతాబాద్ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని శనివారం పరిశీలించారు. గాంధీ నగర్ వద్ద నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో కేక్ కట్ చేసి దివ్యాంగులను సత్కరించారు. అనంతరం జనార్దన్ బాబా,

రత్ననగర్ ఆదర్శ్ బస్తీ సహా పలు బస్తీల్లో పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.నారాయణ గూడ పై జంక్షన్,వాసు మెడికల్ హాల్ ఇందిరా నగర్ సహా పలు ప్రాంతాలు సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ కిషన్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రభుత్వం దివ్యాంగులకు నిరంతరం సహకారాన్ని అందిస్తూ ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తుందని తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు దివ్యాంగులు సాధించిన ఎన్నో విజయాలను మనం స్మరించుకోవలసిన అవశ్యకత ఉందని ఆయన అన్నారు. తమకున్న వైకల్యం గురించి కలత చెందకుండా సాధారణ వ్యక్తులకు ధీటుగా అనేక రంగాలలో దివ్యాంగులు సాధిస్తున్న ఎన్నో విజయాలు మనందరికీ చాలా స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను అని అన్నారు. దివ్యాంగులు స్వయం సంవృద్ధిని సాధించడానికి వీలుగా వారికి బాసటగా నిలుస్తూ నరేంద్రమోదీ గారి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. 03 డిసెంబర్, 2015 న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారు "సుగమ్య భారత్ అభియాన్" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారు చెప్పినట్లు దివ్యాంగులకు అందిస్తున్న ఈ సహకారాన్ని నూతనోత్సాహంతో కొనసాగిస్తూ, దివ్యాంగులకు సమానత్వంతో పాటు సమాన అవకాశాలను కల్పించి ఉన్నత దేశంగా భారత్ ను తీర్చిదిద్దటంలో ప్రతి ఒక్కరూ మన వంతు సహకారాన్ని అందిద్దాం అని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.

# దివ్యాంగులకు నిరంతరం సహకారాన్ని అందిస్తూ, ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వం - జీ. కిషన్ రెడ్డి

**3 డిసెంబర్, 2022**కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ లోని సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఖైరతాబాద్ డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని శనివారం పరిశీలించారు. గాంధీ కుటీర్ వద్ద నిర్వహించిన



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో కేక్ కట్ చేసి దివ్యాంగులను సత్కరించారు. అనంతరంజనార్దన్ బాదా, దత్తనగర్ ఆదర్శ్ బస్తీ సహా పలు బస్తీల్లో పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నారాయణ గూడ వై జంక్షన్,వాసూ మెడికల్ హాల్ ఇందిరా నగర్ సహా పలు ప్రాంతాలు సందర్శించారు .ఈ సంధర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రభుత్వం దివ్యాంగులకు నిరంతరం సహకారాన్ని అందిస్తూ, ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తుందని తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు దివ్యాంగులు సాధించిన ఎన్నో విజయాలను మనం స్మరించుకోవలసిన అవశ్యకత



ఉందని ఆయన అన్నారు. తమకున్న వైకల్యం గురించి కలత చెందకుండా సాధారణ వ్యక్తులకు ధీటుగా అనేక రంగాలలో దివ్యాంగులు సాధిస్తున్న ఎన్నో విజయాలు మనందరికీ చాలా స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను అయన అన్నారు. దివ్యాంగులు స్వయం సంవృద్ధిని సాధించటానికి వీలుగా వారికి బాసటగా నిలుస్తూ నరేంద్రమోదీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. 03 డిసెంబర్, 2015 న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్రమోదీ "సుగమ్య భారత్ అభియాన్" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పినట్లు దివ్యాంగులకు అందిస్తున్న ఈ సహకారాన్ని నూతనోత్సాహంతో కొనసాగిస్తూ, దివ్యాంగులకు సమానత్వంతో పాటు సమాన అవకాశాలను కలిగి ఉన్న దేశంగా భారత్ ను తీర్చిదిద్దటంలో ప్రతి ఒక్కరం మన వంతు సహకారాన్ని అందిద్దాం అని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.

# దివ్యాంగులకు నిరంతరం సహకారాన్ని అందిస్తూ, ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వం – జీ. కిషన్ రెడ్డి



విశాల తెలంగాణ – హైదరాబాద్ : కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ లోని సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఖైరతాబాద్ డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని శనివారం పరిశీలించారు. గాంధీ కుటీర్ వద్ద నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో కేక్ కట్ చేసి దివ్యాంగులను సత్కరించారు. అనంతరం జనార్దన్ బాదా, దత్తనగర్ ఆదర్శ్ బస్తీ సహా పలు బస్తీల్లో పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నారాయణ గూద వై జంక్షన్, వాసూ మెడికల్ హాల్ ఇందిరా నగర్ సహా పాలు ప్రాంతాలు సందర్శించారు. ఈ సంధర్భంగా శ్రీ కిషన్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రభుత్వం దివ్యాంగులకు నిరంతరం సహకారాన్ని అందిస్తూ, ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తుందని తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు దివ్యాంగులు సాధించిన ఎన్నో విజయాలను మనం స్మరించుకోవలసిన అవశ్యకత ఉందని ఆయన అన్నారు. తమకున్న వైకల్యం గురించి కలత చెందకుండా సాధారణ వ్యక్తులకు ధీటుగా అనేక రంగాలలో దివ్యాంగులు సాధిస్తున్న ఎన్నో విజయాలు మనందరికీ చాలా స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను ఆయన అన్నారు. దివ్యాంగులు స్వయం సంవృద్ధిని సాధించటానికి వీలుగా వారికి బాసటగా నిలుస్తూ నరేంద్రమోదీ గారి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. 03 డిసెంబర్, 2015 న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారు “సుగమ్య భారత్ అభియాన్” కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ చెప్పినట్లు దివ్యాంగులకు అందిస్తున్న ఈ సహకారాన్ని నూతనోత్సాహంతో కొనసాగిస్తూ, దివ్యాంగులకు సమానత్వంతో పాటు సమాన అవకాశాలను కలిగి ఉన్న దేశంగా భారత్ ను తీర్చిదిద్దటంలో ప్రతి ఒక్కరం మన వంతు సహకారాన్ని అందిద్దాం అని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.

ఈనాడు
epaper.eenadu.net

# బస్తీలను ప్రభుత్వం విస్మరిస్తోంది: జి.కిషన్‌రెడ్డి



మంత్రికి స్వాగతం పలుకుతున్న మహిళలు

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: ప్రధాన రోడ్లకు రంగులేసి, బస్తీలు, కాలనీల సమస్యలను రాష్ట్రప్రభుత్వం గాలికి వదిలేసిందని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. శనివారం హిమాయత్‌నగర్ మున్సిపల్ డివిజన్‌లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ, నగరం అంటే జూబ్లీహిల్స్, మాదాపూర్ మాత్రమే కాదని, బస్తీలు కూడా ఉన్నాయని ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకే పాదయాత్ర చేపడుతున్నట్లు చెప్పారు. ● మధ్యాహ్నం మూడుగంటలకు మొదలవ్వాల్సిన పాదయాత్ర సాయంత్రం ఆరుగంటలకు ప్రారంభమైంది. స్థానికులు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. యాత్రకు భాజపా శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చారు.

Date : 04/12/2022 EditionName : GREATER HYDERABAD PageNo :

సాక్షి

# మళ్లీ వస్తా..!

- హిమాయత్‌నగర్ డివిజన్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాదయాత్ర
- అపార్ట్‌మెంట్, కాలనీ వాసుల సమస్యలు విని పరిష్కరిస్తానంటూ హామీ
- పరిష్కరించాలని అధికారులకు ఆదేశం



హిమాయత్‌నగర్ డివిజన్‌లో పర్యటిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హిమాయత్‌నగర్:** సుదీర్ఘకాలం తర్వాత కేంద్ర టూరిజం శాఖ మంత్రి కిషన్‌రెడ్డి హిమాయత్‌నగర్ డివిజన్‌లో పాదయాత్ర చేశారు. శనివారం సాయంత్రం నారాయణగూడలోని గాంధీకుటీర్ బస్తీ వద్ద ప్రారంభించిన యాత్ర రాత్రి 8.50గంటలకు హైదర్‌గూడలోని సీడీఆర్ ఆసుపత్రి వద్ద ముగించారు. హిమాయత్‌నగర్ నియోజకవర్గంగా ఉన్న సమయంలో కిషన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో. అక్కడి ప్రజలు ఆయన రాకకోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. గాంధీ కుటీర్ బస్తీ అనంతరం స్ట్రీట్ నెంబర్-15 మీదుగా దత్తానగర్ వైపు వచ్చారు. ఈ ప్రాంతంలో ఉన్న డ్రైనేజీ సమస్య, మంచినీటి సమస్య, రోడ్ల సమస్యలను పరిశీలించేందుకు ఇటు రావాలి, మా ఇంటివైపు రావాలని మంత్రిని కోరారు. దీంతో ఆయన మళ్లీ వస్తా, సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి వెళ్లిపోయారు. ఇదే ప్రాంతంలో లలిత అనే మహిళ ఆయనను పేరు పెట్టి పిలిచి డ్రైనేజీ, రోడ్లు పాడయ్యాయంటూ ఫిర్యాదు చేశారు. దీంతో అక్కడున్న అధికారులకు సమస్య పరిష్కరించాలని కోరారు. స్ట్రీట్ నెంబర్14 నుంచి సీడీఆర్ లైన్ వరకు కాలనీ, అపార్ట్‌మెంట్ వాసులతో మాత్రం కిషన్‌రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. గేట్ల వద్ద నిలబడిన ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి సమస్యలు విన్నారు. వారిని ప్రేమగా పలకరించారు. పాదయాత్ర మొత్తంలో స్థానికులు రోడ్లు పాడయ్యాయని, ఈఈ శంకర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. అక్కడే ఉన్న సర్కిల్-16 డీసీ వేణుగోపాల్‌కు సమస్య పరిష్కరించాలని సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ..ప్రధాన రహదారులను చూపిస్తూ టీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని చెప్పుకుంటుందని, ఒకప్పుడు మిగులు బడ్జెట్‌లో ఉన్న జీహెచ్ఎంసీ ఇప్పుడు లోటు బడ్జెట్‌తో సతమతమవుతుందన్నారు. పలుమార్లు రోడ్లు, ఇతర సమస్యలపై సీఎస్, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్‌కు లేఖలు రాసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పాదయాత్రకు వచ్చినా బస్తీల్లోని సమస్యలు వినకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, సిటీ ప్రెసిడెంట్ గౌతమ్‌రావు, రాష్ట్ర నాయకులు గడ్డం రామన్‌గౌడ్, కార్పొరేటర్ మహాలక్ష్మి తదితరులు కిషన్‌రెడ్డి వెంట ఉన్నారు.

Date: 04/12/2022, Edition: Hyderabad (Hyderabad), Page: 9
Source : https://epaper.sakshi.com/

# హిమాయత్ నగర్‌లో కిషన్‌రెడ్డి పాదయాత్ర

**దిశ, ఖైరతాబాద్ :** ఖైరతాబాద్ నియోజకవర్గం హిమాయత్ నగర్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు ఖైరతాబాద్ సీనియర్ నాయకుడు పల్లపు గోవర్దన్ పాదయాత్రలో పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులను సమస్యలు పరిష్కరించాలంటూ ఆదేశించారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పులామాల వే



సి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గం బీజేపీ నాయకులు శివరాజ్, సితల అనిల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దిశ Sun, 04 December 2022
https://epaper.dishadaily.com/c/71042657

# Only BJP can bring change in State: Kishan



Marri Shashidhar Reddy first time visiting Dr Shyama Prasad Mukherji Bhavan in Hyderabad on Saturday after joining BJP in Delhi

HANS NEWS SERVICE
HYDERABAD

UNION Minister for Tourism and Culture G Kishan Reddy said people of all sections in Telangana see that BJP alone would bring the much-needed change in the State.

He along with BJP MP K Laxman addressed a press conference here on Saturday. He welcomed senior Congress leader Marri Sashidhar Reddy visiting the party state headquarters in Nampally, for the first time, after recently joining the party in the presence of the party's national president JP Nadda at Delhi.

He said, "BJP has become a topic of discussion in every home, office, employees in the public and private sectors and others."

He said that the party would utilise Shashidhar Reddy's expertise in policy making and would play a key role in strengthening the party in Hyderabad and Telangana. He welcomed leaders and supporters of Shasidhar Reddy into the party fold. He said all of them are now part of the BJP family. Kishan Reddy stressed, "all of us will dedicate ourselves to fighting for the people and fulfilling the aspirations of Telangana people."

BJP MP Laxman lashed out at the State government that the TRS has come to the level of not allowing the CBI to enter the state. So that CM KCR's government ruling the State like a monarchy does not want its corruption to come out. All schemes introduced by the government are turning out to be scams. Under the TRS, the State has been turned into a 'drunkard and scams' Telangana, he alleged.

Responding to a question on the CBI issuing summons to TRS MLC K Kavitha, he said "Even she is the Chief Minister's daughter, she is not above the law. No one is above the law, the law takes its course. All are equal before the law and before the constitution. Central investigation agencies are doing their work."

He further asked what is to fear when one does not do anything wrong? Taking a dig at the TRS finding fault with the central investigating agencies, he said, "It seems that tomorrow you will stoop to the level of calling courts doing wrong," he said.

Marri Shasidhar Reddy accused Chief Minister K Chandrasekhara Rao of looting people's money in the name of projects. He said that people's opposition to the TRS government is increasing and its graph is falling.

THE HANS CL

CHANGE OF NAME

I, Manne Pochaiah S/O. Manne Laxmaiah, R/o. H.No.4-3-60, Indira Colony, Sangareddy Twon & Dist., hereby state

CHANGE OF NAME

I Samiya Noor D/o Abdul Kareem R/o. 9-3-58/B/26,m.d.line, Golconda, Hyd,T S changed my name as

I,MOHAMMED ALI ZAQI, R/o HNo:10 Satya Apartments

ఈనాడు
epaper.eenadu.net

# భాజపాతోనే తెలంగాణలో మార్పు

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- భాజపాలో చేరిన మర్రి పురూరవ రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో భాజపాను మరింత శక్తిమంతం చేస్తామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పోరాటం కొనసాగిస్తామని కేంద్ర పర్యాటకశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో మార్పు భాజపా ద్వారానే సాధ్యం అవుతుందని ఆయన అన్నారు. మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి కుమారుడు పురూరవ రెడ్డితో పాటు వివిధ పార్టీల మాజీ కార్పొరేటర్లు కిషన్‌రెడ్డి సమక్షంలో శనివారం సాయంత్రం భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీలో చేరారు. అంతకుముందు.. భాజపా తీర్థం స్వీకరించాక తొలిసారి రాష్ట్ర కార్యాలయానికి వచ్చిన మర్రి శశిధర్‌రెడ్డికి ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ- మాజీ సీఎం మర్రి చెన్నారెడ్డి అనాడు తెలంగాణ ఉద్యమానికి నేతృత్వం వహించారని.. ఆయన కుమారుడు శశిధర్‌రెడ్డి చేరికతో రాష్ట్రంలో, హైదరాబాద్‌లో భాజపా మరింత బలోపేతం అవుతుందని ఆకాంక్షించారు. మర్రి సేవల్ని భాజపా పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంటుందన్నారు.



మర్రి పురూరవ రెడ్డిని భాజపాలోకి ఆహ్వానిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. చిత్రంలో భాజపా నేతలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మర్రి శశిధర్‌రెడ్డి, కె.లక్ష్మణ్.

### సీఎం కుమార్తె అయినా చట్టాలకు అతీతం కాదు: లక్ష్మణ్

తెరాస ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు, డబుల్ బెడ్రూం ఇళ్లు వంటి పథకాలన్నీ కుంభకోణాలే అని భాజపా ఎంపీ కె.లక్ష్మణ్ ఆరోపించారు. వాటి లబ్ధిదారుల జాబితాతో శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మర్రి శశిధర్‌రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యావంతులు, మేధావులు రాష్ట్రాన్ని కాపాడేందుకు భాజపాతో కలిసిరావాలని కోరారు. 'తెలంగాణలో ఏడాదికి సుమారు రూ.40వేల కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం రాబడుతోంది. మద్యం కుంభకోణం దిల్లీ వరకు విస్తరించిందంటే ఈ పాలసీని రాష్ట్రంలో ఎలా అమలుచేశారో చూడాలి. సీఎం కుమార్తె చట్టాలకు అతీతం కాదు. ఏ తప్పు చేయకుంటే భయం ఎందుకు? కుంభకోణంలో పాత్ర లేకుంటే నిజాయతీని ఆమె నిరూపించుకోవాలి' అని డిమాండ్ చేశారు.

### తెరాసపై తీవ్ర వ్యతిరేకత: మర్రి

తెరాసపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని మర్రి శశిధర్‌రెడ్డి అన్నారు. 1994 ఎన్నికల్లో ఓటమికి ముందు కాంగ్రెస్ పరిస్థితి కూడా ఇలాగే ఉందని ఆయన అన్నారు. 'నా అనుభవంతో చెబుతున్నా.. రాష్ట్రంలో భాజపా అధికారంలోకి వచ్చితీరుతుంది. కాంగ్రెస్ పార్టీ ప్రజలను వదిలేసింది. రాష్ట్రంలో భాజపా, తెరాసల మధ్యే పోటీ ఉంటుంది. తెలంగాణలో భాజపాకు బ్రహ్మాండమైన భవిష్యత్తు ఉంది' అని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో భాజపా నేతలు ఎస్.కుమార్, ప్రకాశ్‌రెడ్డి, శ్యాంసుందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

Date : 04/12/2022 EditionName : GREATER HYDERABAD PageNo :

# లిక్కర్ స్కాం దర్యాప్తుతో కేంద్రానికి సంబంధం లేదు

- రేపు కోర్టు తీర్పులనూ రాజకీయం చేస్తారు: కే లక్ష్మణ్
- కేసీఆర్‌కు ఫ్యామిలీ ఫస్ట్.. బీజేపీకి ప్రజలు ఫస్ట్:: మర్రి శశిధర్
- శశిధర్‌రెడ్డి చేరికతో బీజేపీకి మరింత బలం: కిషన్‌రెడ్డి



బీజేపీ కార్యాలయానికి వచ్చిన శశిధర్‌రెడ్డిని సన్మానిస్తున్న కిషన్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): లిక్కర్ స్కాం దర్యాప్తులో దర్యాప్తు సంస్థలకు, కేంద్రానికి సంబంధం లేదని చెప్పారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ కే లక్ష్మణ్ అన్నారు. దర్యాప్తు సంస్థలకు రాజకీయాలను అంటగట్టడం టీఆర్ఎస్‌కు అలవాటైపోయిందని విమర్శించారు. 'రేపు తమకు వ్యతిరేకంగా తీర్పులు వస్తే టీఆర్ఎస్ నాయకులు కోర్టులను రాజకీయాల్లోకి లాగినా ఆశ్చర్యపోనవసరం లేదు' అని ఎద్దేవా చేశారు. ఇటీవలే బీజేపీలో చేరిన మర్రి శశిధర్‌రెడ్డి శనివారం తొలిసారి పార్టీ కార్యాలయానికి వచ్చారు. లక్ష్మణ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆయన్ను సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడారు. లిక్కర్ స్కాంలో కవితకు ఎలాంటి పాత్ర లేకపోతే దాన్ని నిరూపించుకోవాల్సిన బాధ్యత ఆమె పైనే ఉందన్నారు. శశిధర్‌రెడ్డి చేరిక బీజేపీకి ఊతమిస్తుందని కిషన్‌రెడ్డి చెప్పారు. కేసీఆర్‌కు తెలంగాణ ప్రజల కంటే ఆయన కుటుంబం, బంధువులే ముఖ్యమని, బీజేపీ ప్రజలకే తొలి ప్రాధాన్యం ఇస్తుందని శశిధర్‌రెడ్డి అన్నారు.

Date: 04/12/2022, Edition: Hyderabad, Page: 3
Source : https://epaper.andhrajyothy.com

ఆంధ్రప్రభ

# ప్రజల గుండెల్లో శ్రీకాంతాచారి

• కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లోని ఖైరతాబాద్ నియోజకవర్గం హిమాయత్ నగర్ లో కిషన్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రలో భాగంగా శ్రీకాంతాచారి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలా మాల వేసి నివాళులర్పించారు. డివిజన్ లోని పలు ప్రాంతాల్లో తిరుగుతూ ప్రజల ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాలనీల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులు వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మున్సిపల్, వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ లతో వివిధ డిపార్ట్ మెంట్లకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** సీబీఐని రాష్ట్రానికి రానివ్వ మనే స్థాయికి తెలంగాణ ప్రభుత్వం వచ్చిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. అవినీతి బయటకు రాకుండా కేసీఆర్ సర్కారు రాచరిక పాలన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని స్కీములు

Date: 04/12/2022, Edition: Hyderabad , Page: 8
Source : https://epaper.prabhanews.com/

# కల్వకుంట్ల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలి

- ప్రజలకు బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పిలుపు

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో టీఆర్ఎస్ సర్కార్ అవినీతికి, కల్వకుంట్ల కుటుంబ దోపిడీకి వ్యతిరేకంగా మరో ఉద్యమానికి ప్రజలు సిద్ధం కావాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. మేధావులతో పాటు వివిధ వర్గాల వారు తెలంగాణ కోసం ఎలా పోరాడారో.. ఇప్పుడు అదే మాదిరి తెలంగాణ సమాజాన్ని కాపాడుకునేందుకు గొంతెత్తాలని, ప్రశ్నించాలని కోరారు. లేకుంటే సమాజానికి తీవ్రమైన అన్యాయం చేసిన వారవుతారని చెప్పారు. కేసీఆర్ కుటుంబ అవినీతి సొమ్మును కక్కించే వరకు వారిని వదిలిపెట్టవద్దని ప్రజలను కోరారు. మర్రి శశిధర్ రెడ్డి బీజేపీలో చేరిన తర్వాత శనివారం తొలిసారి పార్టీ స్టేట్ ఆఫీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు లక్ష్మణ్ శాలువా కప్పి, బొకే అందించి స్వాగతం పలికారు. తర్వాత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీతోనే మార్పు సాధ్యమని చెప్పారు. ఇప్పుడున్న తెలంగాణతో శ్రీకాంతాచారి ఆత్మ ఘోషిస్తున్నదన్నారు. ఆరోపణలు వచ్చినప్పుడు తమ నిజాయితీని నిరూపించుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందని, ఏ తప్పు చేయని వారు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు.

**టీఆర్ఎస్‌కి ఫ్యామిలీ ఫస్ట్: మర్రి శశిధర్ రెడ్డి**

రాష్ట్రంలో రాబోయే ఎన్నికలు టీఆర్ఎస్ వర్సెస్ బీజేపీగా ఉంటాయని మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. ప్రజలకు తామున్నామనే భరోసా ఇచ్చిన పార్టీ బీజేపీనే అని చెప్పారు. "బీజేపీకి తెలంగాణ ఫస్ట్.. గవర్నెన్స్ ఫస్ట్. కానీ టీఆర్ఎస్‌కు ఫ్యామిలీ ఫస్ట్, ఫాదర్ ఫస్ట్, ఫామ్ హౌస్ ఫస్ట్" అని విమర్శించారు. ఏ పార్టీ అయినా గెలవాలంటే నాయకత్వంపై ప్రజలకు విశ్వాసం ఉండాలని, అది మోడీకే సాధ్యమన్నారు. టీఆర్ఎస్ ప్రజల విశ్వాసం కోల్పోయిందని విమర్శించారు.



పార్టీ స్టేట్ ఆఫీస్‌లో మాట్లాడుతున్న కిషన్ రెడ్డి

**బస్తీల్లో కిషన్ రెడ్డి పాదయాత్ర**

సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని హిమాయత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో శనివారం సాయంత్రం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పలు బస్తీల్లో పాదయాత్ర చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వంటి ప్రాంతాలను మాత్రమే అభివృద్ధి చేయడం కాదని, బస్తీలను కూడా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవాలన్నారు.

**బీజేపీ వైపు చూస్తున్నరు: కిషన్ రెడ్డి**

తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. శశిధర్ రెడ్డి చేరికతో తెలంగాణలో, ముఖ్యంగా హైదరాబాద్ సిటీలో బీజేపీ మరింత బలపడుతుందని, ఆయన సేవలను పార్టీ పూర్తిస్థాయిలో వినియోగించుకుంటుందని తెలిపారు. శశిధర్ రెడ్డి అనుభవమున్న నేత అని, రాష్ట్రంలో ఆయన కుటుంబం గురించి తెలియని వారంటూ ఎవరూ ఉండరన్నారు. శశిధర్ రెడ్డి నాయకత్వంలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్ సమక్షంలో సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీలో చేరారు.

V6 వెలుగు Sun, 04 December 2022
https://epaper.v6velugu.com/c/71041550